ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 29 ఏప్రిల్ , 2025 | పేజీలు :6

## భూ భారతిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి




మెయిన్‌లో...

# తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండాను వదలని సామల



## చల్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సందర్శన

**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలం చల్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఓపి రికార్డును తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి ఆస్పత్రికి వచ్చిన కారణాన్ని తెలుసుకున్నారు. ఫిమేల్ వార్డు సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీతో మాట్లాడారు. సాధారణ ప్రసవం గురించి అవగాహన కల్పించారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల ఆధార్, ఫోన్ నెంబర్ సేకరించి ఆయుష్మాన్ భారత్‌లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలన్నారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు. మహిళలకు మల్టీమిటమిన్ టాబ్లెట్లు, క్యాల్షియం ఐరన్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. టెలివిజన్‌లో అవగాహన కార్యక్రమాలు ప్రదర్శించాలని సూచించారు. కలెక్టర్ వెంట పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ సుచిత్ర ఉన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఐకెపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమ యంత్రం, ప్యాడీ క్లీనర్ పనితీరును పరిశీలించారు. ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరుకోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకాలు ధాన్యాలను వేర్వేరు కల్లాలు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్, ఐకెపి సిబ్బంది ఉన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మల్లేశం మొదటి వర్ధంతిని పురస్కరించుకుని ఘన నివాళులు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** పోరాట యోధుడు, కార్మిక వర్గ పక్షపాతి తన తుది శ్వాసను విడిచే వరకు కూడా ఎర్ర జెండాను వదలని అమరుడు సామల మల్లేశమని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు కొనియాడారు. సోమవారం సామల మల్లేశం ప్రతమ వర్ధంతిని పురస్కరించుకుని సిపిఐ పట్టణ కార్యదర్శిపంతం రవి ఆధ్వర్యంలో సిరిసిల్ల బివై నగర్ జెండా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కాశ్మీర్‌లోని పహాల్‌గాంలో ఉగ్రవాదుల దాడిలోఅమరులైన వారికి రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్మిక వర్గ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేశారన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో కార్మిక వర్గ పోరాటాలలో సామల మల్లేశం పాత్ర చాలా గొప్పదని ఆయన తుది శ్వాస విడిచే వరకు కూడా కార్మిక వర్గ ప్రయోజనాలకు ఆలోచించే వారని ఆయన నమ్ముకున్న సిద్దాంతాలకు ఎన్నడు కూడా వెన్ను చూపకుండా ప్రజల ప్రయోజనాల కొరకే జీవితాంతం రాజీలేని పోరాటాలు చేశారని అమరుడు కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి నగర భూ పోరాటం మొదలుకుని ఈ ప్రాంతంలో ప్రజలకు రెండు కళ్ల లాంటి పవర్‌లూమ్స్ బీడి కార్మికుల వేతనాలు పెరుగుదల మౌళిక సదుపాయాలు కార్మిక చట్టాలు అమలు కొరకు అలుపెరని పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, మంత్రి చంద్రయ్య, సుంకనపల్లి శాంతాభాయి, గాజుల లింగం, నల్ల మార్కండేయులు, జంగం జనార్ధన్, కోడం ప్రమీల తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి చట్టంతో భూ వివాదాలకు పరిష్కారం




కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాలే ధ్యేయంగా నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ధరణితో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో నిపుణులచే 17రాష్ట్రాలలో అధ్యయనం జరిపించిన మీదట సమగ్ర అంశాలను పొందు పరుస్తూ ఈ నూతన ఆర్ ఓఆర్ చట్టాన్ని రూపొందించారని అన్నారు. ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి, రెంజల్ మండల కేంద్రాలలోని రైతు వేదికలలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి (భూమి హక్కుల చట్టం) తీసుకరావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్న రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. 2014 జూన్ కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గడిచిన 12ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుంచి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుంచి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. వాటిని రికార్డులలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. గత ధరణిలో సాధా బైనామాల క్రమబద్దీకరణకు అవకాశం ఉండేది కాదన్నారు. కాగా, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్ పై లేదా జారీ చేసి పాసు పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓకు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ రైతులకు భూ భారతి చట్టంలోని కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో స్థానిక అధికారులు, రైతులు, జడ్పీ వైస్ ఛైర్మన్ రజిత యాదవ్, నాయకులు రామ్మోహన్, సొసైటీ ఛైర్మన్‌లు, మాజీ సర్పంచ్‌లు, తహసీల్దార్ ధన్వాల్, వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## యువ వ్యాపారికి జాతీయ యూత్ ఐకాన్ అవార్డు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని మార్కండేయకాలనీలో వెలుగు సామాజిక స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్నవారిని గుర్తించి జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలను2025 సోమవారం అందజేశారు. ఈ క్రమంలో గోదావరిఖనికి చెందిన యువ వ్యాపారి స్థానిక సాగరిక ఫర్నిచర్ మాల్ సీఈవో చందా చంద్రకాంత్ జాతీయ స్థాయి యూత్ ఐకాన్ అవార్డును గెలుచుకున్నారు. సంస్థ జిల్లా అధ్యక్షులు తుమ్మ నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఒకటో పట్టణ సీఐ ఇంద్రసేనా రెడ్డి, సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెద్దంపేట శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ సిహెచ్.కిషన్ రావు, పలువురు వ్యాపారవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనారు. ఈ సందర్భంగా యూత్ ఐకాన్ అవార్డు గెలుపొందిన చంద్రకాంత్‌కు హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్ కుమార్ అభినందనలు తెలిపారు.

# చొప్పదండిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

### ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్




**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్‌తో పాటు పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు హాజరయ్యారు. ర్యాలీని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్ద ప్రారంభించి గాంధీ విగ్రహంవరకు కొనసాగించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వీధుల గుండా ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ విగ్రహంవరకు కొనసాగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పహల్గం టెర్రరిస్టుల దాడిలో చనిపోయిన వారికి సంతాపకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ కౌన్సిలర్లు పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు గుర్రం రమేష్, కడారి శంకర్, ముద్దం తిరుపతి, పిట్టల వెంకటేష్, నూనె శేఖర్, గుంటి స్వరూప, కనుమల్ల రాజశేఖర్, కార్యకర్తలు, మహిళలు భారీగా హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిడిఓ సురేష్, ఐకెపి ఎపిఎం పద్మతో కలిసి సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు మాట్లాడుతూ.. గ్రామ రైతుల సౌకర్యార్థం మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సిసిలు రాజ్యలక్ష్మి, తిరుపతి తోపాటు విఓఎలు గ్రామ నాయకులు,రైతులు బాలాజీ,వాజిద్ పాషా, చిగురు విద్యాసాగర్,కొట్టె ఉపేందర్,అకోజ్ అశోక్ చారి తో పాటు మహిళా స్వా శక్తి సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా చూడాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రామగుండం ఎమ్మెల్యే సతిమణి, మక్కన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ సోమవారం సందర్శించారు. కేంద్రంలో రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్ల చేపట్టి డబ్బులు చెల్లించాలని నిర్వాహకులను కోరారు. అదేవిధంగా అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పేందుకు ముందు జాగ్రత్తగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. హమాలీ కూలీలకు సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్‌సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 పై అవగాహన సదస్సు ను సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప రెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో రాధాభాయి, ఇంచార్జ్ తహశీల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, అధికారులు సిబ్బంది, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కాంగ్రెస్‌లో గందరగోళం




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జరిగిన పార్టీ సంస్థాగత,నిర్మాణ సన్నాహక సమావేశం రసాభాసగా మారింది. గ్రూపు రాజకీయాలు భగ్గుమన్నాయి. విభేదాలు బయటపడ్డాయి. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్, రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకుడు నమిండ్ల శ్రీనివాస్‌తో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే మేడిపల్లి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, నియోజకవర్గ ఇంచార్జిలు పురుమల్ల శ్రీనివాస్, ఒడితెల ప్రణవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు కటకం మృత్యుంజనం, ఆరెపల్లి మోహన్ తదితర నేతలు పాల్గొన్నారు. సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. కాగా తనకు అవకాశం రాగానే కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడ కాంగ్రెస్‌లో ఏ కమిటీ వేసినా హైదరాబాద్‌లో ఒకడున్నాడు అంటూ మాట్లాడారు. మంత్రులనుద్దేశించి పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ సహా కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను పరోక్షంగా ఉద్దేశించి మాట్లాడాడంటూ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యు కార్యకర్తలతో ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ వాగ్వివాదానికి దిగాడు. ఇద్దరు మధ్య వాదోపవాదాలతో గందరగోళం జరిగింది. మంత్రుల గురించి మాట్లాడే స్థాయి అతడిది కాదంటూ తీవ్ర వాగ్వివాదానికి దిగారు. ఇరువర్గాల కార్యకర్తలు ఒకరినొకరు తోసుకుని బాహాబాహీకి దిగారు. నేతలు ఎంత వారించినా వినలేదు.. దీంతో సమావేశం మధ్యలోనే పలువురు నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అంతకుముందు ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ మాట్లాడుతూ తెలంగాణలో జై బాపు, జై భీమ్ , జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుందని కొనియాడారు. నైపుణ్యత, పట్టుదల ఉన్న ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రానికి ఉన్నారని పేర్కొన్నారు. 140 సంవత్సరాలు చరిత్ర కలిగిన పార్టీ ప్రపంచంలో కాంగ్రెస్ మాత్రమేనన్నారు. కాంగ్రెస్ పార్టీలో గీసిన గీతను దాటితే వారిపై క్రమశిక్షణ చర్యలు, రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పార్టీకి నష్టం చేసే విధంగా వ్యవహరించకూడదన్నారు. గ్రామస్థాయి అధ్యక్ష పదవి నుంచి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి వరకు పద్ధతి ప్రకారం కొనసాగుతుందని, పార్టీ కార్యకర్తలందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. పార్టీ పటిష్టత కోసం శ్రేణులంతా కృషి చేయాలన్నారు. పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 2017కు ముందు పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు పార్టీ పదవుల కోసం దరఖాస్తు చేయవచ్చన్నారు. గ్రామ మండల బ్లాక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి ఆశించే వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సంస్థాగత బలోపేతం కోసం క్షేత్ర స్థాయిలో కార్యకర్తల అభిప్రాయాన్ని తీసుకుంటామన్నారు. కాగా కొంత మంది కార్యకర్తలు సమావేశాన్ని ఉద్దేశించి తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. గత ప్రభుత్వంలో లక్షల రూపాయలు సంపాదించుకున్న వారు ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి పైరవీలు చేసుకుంటున్నారని, దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పార్టీ జెండాలు మోస్తున్నామని వాపోయారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టించడానికి ఒకరిద్దరు నాయకులు ప్రయత్నిస్తున్నారని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవులు వెంటనే భర్తీ చేస్తే కొంతమంది కార్యకర్తలు సమాజంలో గౌరవంగా బ్రతుకుతారంటూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## గోదావరిఖని జనరల్ ఆస్పత్రి డాక్టర్ చంద్రశేఖర్ సరెండర్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం జనరల్ ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్న రామగుండం జనరల్ ఆస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.చంద్రశేఖర్‌ను సరెండర్ చేస్తున్నట్లు రామగుండం జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్‌సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ఆస్పత్రి పరిశీలన సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ ఆస్పత్రిలో ఎంఐసియూ వార్డు పేషంట్లతో దురుసుగా ప్రవర్తిస్తూ వైద్య వృత్తికే అవమానకరంగా వ్యవహరించడం, రోగులకు జరిగే సేవలకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులతో కూడ దురుసుగా ప్రవర్తిస్తారని అనేక ఫిర్యాదులు ఉన్నాయని, ఎటువంటి సమాచారం అందించకుండా రెండు రోజులపాటు విధులకు గైర్హాజరు అయ్యారని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ చంద్రశేఖర్‌ను సరెండర్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్ చంద్రశేఖర్‌ను ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం సంచాలకులకు సరెండర్ చేస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్ తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ జాతీయ సమావేశంలో 'వివేకానంద' ప్రోగ్రాం అధికారి



**ప్రజాపక్షం/కరీంనగర్:** భారత ప్రభుత్వం జాతీయ యువజన, క్రీడా సర్వీసుల విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 25, 26వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన ఎన్ఎస్ఎస్ జాతీయ సమావేశంలో స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్ పాల్గొనడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి ముగ్గురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు ఆహ్వానం అందగా అందులో తమ కళాశాల అధికారి సాగర్ పాల్గొనడం జరిగిందని, ఇది సాగర్ చేస్తున్నటువంటి సామాజిక సేవకు గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ఈ సమావేశంలో మై భారత్ పోర్టల్ గురించి తన ఆలోచనలను, అనుసరించే పద్ధతులను వివరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ధనపురి సాగర్‌ను కళాశాల కరెస్పాండెంట్ వి.ఆగంరావు, ఏసిఓటి సంపత్ కుమార్, ఏఓటి శ్రవణ్ కుమార్, రామేశ్వర్ రావు తదితరులు అభినందించారు.

## చరిత్రలో నిలిచేలా బిఆర్ఎస్ రజతోత్సవం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవం సభ చరిత్రలో నిలిచేలా కుంభమేళా తరహాలో జరిగిందని, ఈ సభను విజయవంతం చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. సోమవారం గోదావరిఖనిలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సభ విజయవంతం కావడం వల్ల తెలంగాణ ప్రజలందరూ కేసీఆర్ వెంట ఉన్నారని స్పష్టమైందన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, గోపు అయిలయ్యయాదవ్, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి, బొడ్డు రవీందర్, ముద్దసాని సంధ్యారెడ్డి, నీరటి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, అచ్చే వేణు, మెతుకు దేవరాజు, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న, అవునూరి వెంకటేష్, కర్రి ఒదేలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/మానకొండూర్:**మానకొండూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అర్జీదారు ధరఖాస్తును, ఫీల్డ్ సిబ్బంది వెరిఫికేషన్ ఫారాన్ని పరిశీలించారు. లబ్దిదారుల ఎంపికకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో పొరపాట్లు ఉండడానికి వీలు లేదని, వచ్చిన ధరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. లబ్దిదారుల జాబితా సిద్దం చేసి ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించాలని అన్నారు. కమిటీ ఆమోదించిన లబ్దిదారులకు ఇండ్ల నిర్మానానికి ముందుగా ఎంపిడివో, ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి సంయుక్తంగా మరోసారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని తెలిపారు. అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలన్నారు. ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపిడివో పంచాయతీ కార్యదర్శి రేవంత్ ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగంటి రాజేశం తల్లి పోశమ్మ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజి సోమవారం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట చెల్కల జితేందర్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్ల మల్లయ్య, మాజీ ఎంపిటీసి బండ సమ్మయ్య, నాయకులు చెల్కల ఓదెలు, కిషన్, ఒడ్నాల సమ్మయ్య,బత్తుల మల్లయ్య,జంగిటి తిరుపతి,ఇట్టం గట్టయ్య,బండ పోచాలు వారి తోపాటు తదితరులు ఉన్నారు.

## దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలు: తహసీల్దార్ వరందన్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** బాటసారుల దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలని తహసిల్దార్ వరందన్ పేర్కొన్నారు .పెరుగుతున్న ఎండలకు బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ తెలిపారు. సోమవారం జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో నల్లగుట్ట ప్రాంతంలో రవీందర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా తహసిల్దార్ వరందన్ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన రవీందర్ స్వచ్ఛంద సంస్థను అభినందిస్తున్నట్లు చెప్పారు .చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయాన్ని వారు కొనియాడారు .ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు .బాటసారులకు చలివేంద్రాలు కొంత ఉపశమనం కలిగిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాడూరి సత్యనారాయణ ,చెవుల మద్ది శ్రీనివాస్ ,అంకం భూమయ్య ,పెనాలపు అశోక్ ,చిర్ల గంగాధర్,వేల్పుల రాజేష్,శ్రీనివాస్ ,సింహాచలం సత్యనారాయణ,మహంకాళి చంద్రశేఖర్ ,గంగాధర్ మధుసూదన్ ,లక్కాకుల వెంకటేష్ , సంగేమ్ కళ్యాణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌బెల్ట్‌లో నిషేధిత గంజాయిపై ఉక్కుపాదం

## గంజాయి స్వాధీనం:ముగ్గురు వ్యక్తుల అరెస్టు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. సోమవారం రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలోని కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామ శివారులోని రాజేందర్‌నగర్ వద్ద ముగ్గురు వ్యక్తులు రెండు కిలోల గంజాయి తరలింపుకు సిద్ధంగా ఉన్నారనే సమాచారం మేరకు కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ దాడి చేసి పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చింతూరు మండల కేంద్రానికి చెందిన సవలం మల్లేష్, జగిత్యాల్య జిల్లా గుడిసెలపేటకు చెందిన అలక సందీప్, మద్దెల హరీష్‌లు ద్విచక్ర వాహనంపై 2 కిలోల గంజాయిని ఓపెన్ ప్లాట్స్ వద్ద తరలించేందుకు సిద్ధమౌతున్న క్రమంలో పోలీసులు వెళ్లి ముగ్గురిని పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. కోల్‌బెల్ట్ ప్రాంతంలో నిషేధిత గంజాయిపై ఉక్కుపాదం మోపడం జరగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు గంజాయికి బానిస కాకుండా చూసుకోవాలన్నారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్య ప్రదేశాల్లో నిరంతరం నిఘా పెట్టామని, తనిఖీలు చేపడ్తున్నామన్నారు. గంజాయి తరలింపు, విక్రయం గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో గోదావరిఖని 2వ పట్టణ సీఐ నక్క ప్రసాద్‌రావు, కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్, ఎఎస్ఐ బాలాజీ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

## అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** రాజీవ్ యువవికాసం పథకం కోసం వచ్చిన ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కోసం జిల్లాలో 57763 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ధరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యిందని వెల్లడించారు. ప్రత్యేక అధికారులు ధరఖాస్తుల విచారణను వేగవతం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ కోటాలో నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంపిడివోలకు, మున్సిపల్ కమిషనర్లకు ఇది వరకే పంపించామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే దిశగా అధికారులు లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. బ్యాంకుల నుంచి ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పవన్ కుమార్, ఎంపిడివోలు, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారం

## అదనపు కలెక్టర్ డి.వేణు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అన్నారు. శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పులపల్లి గ్రామానికి చెందిన కనకయ్య తనకు సర్వే నెంబర్ 778 లో 30 గుంటలు, 779 లో 30 గుంటల భూమి ఉందని, భూ భారతి ద్వారా పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన డి.నరేందర్ తమ అమ్మగారికి ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య76 ప్రకారం సర్వే నెంబర్ 68 లో 125 చదరపు గజాల భూమి వచ్చిందని, తమ అమ్మగారు 2020 అక్టోబర్ 18న మరణించారని ఆ భూమిని అమ్మ వారసులైన తమ పేరు మీద మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను అంతం చేస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

## సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నిరసన ధర్నా




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఆదివాసుల అంతం రాజ్యాంగ విరుద్ధమని,కర్రె గుట్ట ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఏకపక్ష దాడులను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు నిర్వహించాలని సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ చత్తీస్ ఘడ్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట యుద్ధ క్షేత్రాన్ని మరిపిస్తుందని ఆయన అన్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారనీ ఆయన అన్నారు. వేలాది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేసుకుని ఏకపక్ష దాడుల్ని కొనసాగించడం వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. అడవి సంపద, ప్రకృతి ఖనిజ సంపద కార్పొరేట్ ఆధిపతులు అంబానీ, ఆదానీలకు అప్పచెప్పే కుట్రలో భాగంగానే ఆదివాసి ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు.కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్‌ను కేంద్ర, ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్, జిల్లా నాయకులు బి అశో క్, చిలుక శంకర్, ఐ రాజేశం, కొల్లూరి మల్లేష్ , మేరుగు చంద్రయ్య, కాదాసి లింగమూర్తి,గుండేటి మల్లేశం, పైడిపల్లి రమేష్, బి బుచ్చయ్య, బాలకృష్ణ, బాబు, రాయమల్లు, ఎస్ ప్రసాద్, పెరిక మొండయ్య, ఆర్ మల్లయ్య, నారాయణ, వసంత్, గుండు రాజయ్య,, బి ఆనంద్, సమ్మెట తిరుపతి, ఎస్ లలిత, రాజేశ్వరి. కోడి పుంజుల పోచయ్య, సాగర్, సమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఫూలే సినిమాను ఎలాంటి సెన్సార్ లేకుండా విడుదల చేయాలి

## ధర్మసమాజ్ పార్టీ రాష్ట మండల కన్వీనర్ అమర్ మహరాజ్

**ప్రజాపక్షం / కోనరావుపేట:** భారతదేశ తొలి సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావుపూలే జీవిత చరిత్ర పోరాటం గురించిన ఫూలే సినిమాను అనంత్ మహదేవన్ తెరకెక్కించడం గొప్ప విషయం. వాస్తవ చరిత్ర ఆధారంగా ఉన్నది ఉన్నట్లుగా ఎలాంటి సెన్సార్ లేకుండా విడుదల చేయాలని దీనికి కేంద్రం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ధర్మసమాజ్ పార్టీ కోనరావుపేట మండల కన్వీనర్ అమర్ మహారాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక వేళ విడుదలకు ఏదైనా ఆటంకాలు కల్పిస్తే బిసి, ఎస్సీ, ఎస్టీ సమాజం ఒక్కటై భారీ పోరాటానికి పిలుపునిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

# మే 1నుంచి సమ్మర్ స్కూల్ ప్రారంభం

## ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ స్కూల్ ప్రారంభించనున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల స మ్మయ్య తెలిపారు. సోమవారం ఆయన పాఠశాలలో సమ్మర్ స్కూల్ ఏర్పాట్లను పరిశీలించారు. సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వాదేషానుసారం గ్రామంలోని 1నుంచి 7వ తరగతి చదివే పిల్లల సౌకర్యార్థం ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో వచ్చే నెల 1న సమ్మర్ స్కూల్ ప్రారంభిస్తామన్నారు. వే సవి సెలవుల నేపథ్యంలో పాఠశాల పిల్లలు ఒకటిన్నర నెలల పాటు చదువుకు దూరమవుతున్నారని, దాంతో ఇదివరకు నేర్చుకున్న అంశాలను పిల్లలు మరచిపోయే అవకాశముందన్నారు. పిల్లలు నే ర్చుకున్న అంశాలకు గ్యాప్ (విరామం) లేకుండా వారి చదువు కొనసాగించేందుకు సమ్మర్ స్కూల్ చాలా ఉపయోగపడుతుందని ఆ యన తెలిపారు. ఊషన్నపల్లి గ్రామంలోని తల్లిదండ్రులు వారి పిల్లలందరూ కూడా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్

## మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండలం ధరూర్‌లో సోమవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్‌రెడ్డి, శీలం సురేందర్ ఆధ్వర్యంలో ధరూర్ శివారులోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉరకలెత్తిన ఉత్సాహంతో ధరూర్ శివారులోని ఎస్.ఆర్.ఎస్.పి కాలువ నుండి జగిత్యాల జాతీయ రహదారి వెంట వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ జెండాలను, అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్రపటాలు, రాజ్యాంగ ప్రతులు పట్టుకొని అంబేద్కర్ ఆలోచనా విధానం వర్ధిల్లాలి, అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం, రాజ్యాంగాన్ని రక్షిద్దాం అంటూ నినాదాలు చేస్తూ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పరిశీలకులు అంజన్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం ధరూర్ గ్రామ అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కృషితోనే అన్నివర్గాల అభ్యున్నతి, రాజ్యాంగ రచనతోనే సమాన హక్కులు పొందుతున్నమన్నారు. నాలుగు దశాబ్దాలుగా జీవన్ రెడ్డి అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం, అభివృద్ధికి జీవన్‌రెడ్డి పాటుపడ్డానని, ధరూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో అభివృద్ధి చేసింది జీవన్ రెడ్డి మాత్రమే అని, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. దళితులకు స్థానిక ఉద్యోగాల్లో అవకాశం కల్పించేందుకు జీవన్ రెడ్డి కృషి చేశారని, అంబేద్కర్ రాజ్యాంగ రచనతోనే తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ చొరవతోనే ఏర్పడింది. పదేళ్ల నుండి అభివృద్ధి చేయకుండా అభివృద్ధి అనే ముసుగులో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేను మీది ఏ పార్టీ అని ప్రజలు నిలదీయాలి అని ధరూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు. జై బాపు.. జై భీమ్, జై సంవిధాన్ పరిశీలకులు అంజన్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జీవన్ రెడ్డి పదవులకే వన్నె తీసుకు వచ్చారని, జీవన్ రెడ్డి మంత్రిగా కరీంనగర్ నుండి హైదరాబాద్ కు రాజీవ్ రహదారి వేశారని, ఊరూరా రోడ్లు, కరీంనగర్ నుండి జగిత్యాల్ డబుల్ రోడ్డు ఆయన హయంలోనే వేశారని, ఎమ్మెల్సీగా బీఆర్‌ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎండగట్టి, పోరాటం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగ రచనతోనే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అనుభవిస్తున్నాం, రాజ్యాంగంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించినందుకు రాజ్యాన్ని మార్చుతారా.. అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని అమెరికా మహిళలకు ఓటు హక్కు కల్పించిందని, భారత రాజ్యాంగం ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని, నేటి తరానికి రాజ్యాంగం గొప్పదనాన్ని, గాంధీజీ చూపిన అహింసాబాటను చూపాల్సిన అవసరం ఉందని, మాజీ మంత్రివర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా ధరూర్, నర్సింగాపూర్ గ్రామల ప్రజలు అండగా నిలిచాను, అహింసాయుతంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన బాపూజీ ఆయనకు ఆదర్శనీయం అని, పహల్గావ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ప్రతి భారతీయుడి ఖండించాలని, పాకిస్తాన్ భారత దేశంపై దొంగ దెబ్బ తీస్తోందని, దేశ ఐక్యత, సార్వభౌమత్వం కాపాడుకునేందుకు పాకిస్తాన్ పై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలుస్తామని, నవభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన ఫలాలు యావత్ భారత ప్రజలు అనుభవిస్తున్నారు. రాష్ట్రాల ఏర్పాటు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటు రాజ్యంగంలో పొందుపర్చారు. జగిత్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ఉచిత విద్యుత్ ఇవ్వాలని సంకల్పించింది, కళ్ళేం కాడ వడ్లు కొనుగోలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఉచిత గృహ విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం తప్పా.. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని, బీఆర్‌ఎస్ హయాంలో నర్సింగాపూర్ గుట్టలు తవ్వేశారు అని, పదేళ్లు ధరణిని అడ్డం పెట్టుకొని, భూమి అన్యాక్రాంతం అయితే, ప్రభుత్వానికి తిరిగి భూమి అప్పగిస్తే తప్పా అని నిలదీశారు. బతుకచ్చినోడు. బతుకచ్చినట్టు ఉండాలి. పొట్టకూటి కోసం వచ్చినాడు. ఇళ్లను ఆక్రమించుకుంటే చూస్తూ ఊరుకుంటామా అని జీవన్ రెడ్డి అన్నారు.

అనంతరం జై బాపు..జై భీమ్, జై సంవిధాన్ పరిశీలకులు అంజన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శీలం సురేందర్, కొలుగూరి శివ కుమార్, శీలం మల్లేశం, నర్సయ్య, బండ శంకర్ గాజంగి నందయ్య, గోపి రాజిరెడ్డి, కల్లేపల్లి దుర్గయ్య, జున్ను రాజేందర్, కొం ద్ర జగన్, చాంద్ పాషా, గంగాధర్, మహేష్, చందా రాధ కిషన్, నరేష్, రాజిరెడ్డి, రాజశేఖర్, రఘువీర్ గౌడ్, గుండా మధు, నల్ల స్వామి రెడ్డి, సింగరావు, మొగిలి, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

---

### ఆపరేషన్ కగార్‌ను ఆపి..

## మావోయిస్టులతో చర్చలు జరపాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకుల డిమాండ్




**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌ను ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్‌నగర్ కార్మిక భవనంలో అఖిల పక్ష నేతలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చత్తీస్‌ఘడ్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో కర్రెగుట్ట గత నాలుగైదు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నదని ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసీ, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారన్నారు. ఇప్పటికి హెలికాప్టర్స్, డ్రోన్‌ల ద్వారా దాదాపు 20వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేయగా, ప్రతి రోజు ఎన్‌కౌంటర్స్ జరుగుతున్నాయని, గత రాత్రి నుండి పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో 40 మందికి పైగా మావోయిస్టులు ఆదివాసీలు హతమైనట్లు ప్రసార ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వెంకటాపూర్, వాజేడు, ములుగు ప్రాంతాల్లోనూ వేలాదిగా పోలీలసు బలగాలు మోహరించి ఉన్నాయని, కర్రెగుట్ట ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంప్‌ల నుండి ఇటు తెలంగాణ అటు చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలోని అడవి ప్రాంతాల్లో ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అన్నారు. అమాయకులైన వీరిని కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రికరించే ప్రమాదం ఉందన్నారు. వెంటనే కర్రెగుట్ట బేస్ క్యాంప్‌లను ఎత్తివేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శిగుంటి వేణు, సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్, సోమిశెట్టి దశరథం, బొజ్జ కనుకయ్య, సకినాల అమర్, మార్వాడి సుదర్శన్, అంకని భాను, రాగుల రాములు, బడె స్వామి దాస్, చెట్కూరి ఆంజనేయులు గౌడ్, గొట్టెరవి, మిట్టపెల్లి రాజమౌళి, కిషన్, రమేష్, కల్లూరి చందన, పోకల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

## బిఆర్‌ఎస్ రజతోత్సవ సభ మహా కుంభమేళాను తలపించింది

### జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత నియోజకవర్గ నాయకులతో కలిసి సోమవారం రోజున మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఆదివారం జరిగిన రజతోత్సవ సభ ఒక మహా కుంభమేళాను తలపించిందని అని, కెసిఆర్ సభను విజయవంతం చేసిన బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కెసిఆర్ అభిమానులు సబ్బండ వర్గాలు బిఆర్‌ఎస్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కెసిఆర్ ఒక్క పిలుపుతో సబ్బండ వర్గాలు జగిత్యాల నియోజకవర్గం నుండి, తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారు అని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ వంటి పథకాలు కెసిఆర్ చేతితో రైతులకు అన్నం పెడితే ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పథకాలు అమలు చేయకుండా వారి నోట్లో మట్టి కొడుతుందని, ఓట్ల కోసం మాత్రమే రైతులు కావాలి రైతుల బాగోగులు పట్టించుకోని ఈ ప్రభుత్వం ప్రజల యొక్క బాధలు చూసి కెసిఆర్ దుఃఖిస్తూ మాట్లాడిన మాటలు చాలా బాధాకరమని, ప్రజల కోసం మళ్ళీ బయలుదేరుతానని కొండంత భరోసా ఇచ్చారు.

కేసిఆర్ సభతో తెలంగాణ ప్రజల ఆత్మవిశ్వాసాన్ని, కార్యకర్తలకు గుండె ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, జగిత్యాల రూరల్, అర్బన్, రాయికల్ పట్టణ, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, అనిల్, మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, రాయికల్ కోఆర్డినేటర్ శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులు వొళ్ళెం మల్లేశం, నాయకులు శీలం ప్రవీణ్, గంగారెడ్డి, రిజ్వాన్, యూత్ నాయకులు ప్రతాప్, ప్రణయ్, మనోజ్, వర్షిత్, బిఆర్‌ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

---

## ప్రజల్లో పోలీస్ శాఖ గౌరవాన్ని పెంపొందించాలి

### వెంకటేష్‌కు ఎస్పీ పదోన్నతి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/మల్లాపూర్, జగిత్యాల ప్రతినిధి :** ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వర్తించాలని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన వెంకటేష్ గౌడ్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నుసోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచేవిధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## 'మేడే'ను దీక్ష దినంగా నిర్వహించాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే1న మేడే నిర్వహించాలని కరపత్రాలను సోమవారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం ముత్తారం సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, సీపెల్లి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్‌లు మాట్లాడుతూ రోజుకు 18 గంటలు పనిచేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ రోజుకు 8 గంటల పని దినం కోసం, 1886 సంవత్సరంలో అమెరికా దేశంలో, చికాగో నగరంలో, హె మార్కెట్ వద్ద సమ్మెలో భాగంగా ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులపై అక్కడి ప్రభుత్వ పోలీస్ యంత్రాంగం కాల్పులు జరపడంతో అనేకమంది కార్మిక నాయకులు అమరులయ్యారని, ఆ రక్తం మడుగులో తడిసిన కార్మికుని అంగిని పైకి ఎగరేయడంతో అదే ఎర్రజెండాగా ఆవిర్భవించిందని అన్నారు. అక్కడ ఎగిరిన ఎర్ర జెండా ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల, సౌకర్యాల, చట్టాల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించి కష్టజీవులకు అండగా ఉందని అన్నారు. అందుకే మేడేను ఉత్సవంగా కాకుండా పోరాట దినంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గజ్జెల రాజకుమార్, వెంకటేష్, నాయకులు నాదం, శ్రీనివాస్, దుర్గయ్య, నరేష్, రవి, మల్లేష్ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్ రాయితీకి చివరి తేదీ ఏప్రిల్ 30వరకు

**ప్రజాపక్ష/ముత్తారం :** ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లింపు 25 శాతం రాయితీతో చెల్లించుటకు గడువు ఏప్రిల్ 30 వరకు మాత్రమే ఉందని అవకాశాన్ని మండలం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఎల్‌పిఒ ఆదేశాల మేరకు ఎంపిడిఒ సురేష్ తెలిపారు. ఈనెల 30 తేదీ తర్వాత నుండి 25 శాతం రాయితీ ఉండదని ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించని వారు త్వరగా చెల్లించుకొని ఈ అవకాశంని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ సురేష్ కోరారు.

## బాల్య మిత్రుడికి బాసటగా..



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల కేంద్రం శంకరపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987–88 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు తమ బాల్య మిత్రుడికి బాసటగా నిలిచారు. సైదాపూర్ మండలం గర్రెపల్లి గ్రామానికి చెందిన వేముల రాజమొగిలి (52) కేశవపట్నంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటూ పదవ తరగతి చదువుకున్నాడు. ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజమొగిలి మరణంతో పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబానికి ఆనాటి స్నేహితుల్లో కొందరు కలిసి పోగు చేసిన రూ.22500 గర్రెపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూతగా అందజేశామని కొత్తపెల్లి తిరుపతి, భోజనపల్లి శ్రీవాణిలు తెలిపారు.

## మంగళ్ పహాడ్‌లో బావిలో పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/ఎడపలి:** తాగిన మైకంలో మూత్ర విసర్జనకు వెళ్లి బావిలో పడిన ఓ యువకుడు మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని మంగళ్పాహాడ్ గ్రామంలో సోమవారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మంగళి దేవిదాస్(28) అనే యువకుడు ఆదివారం గ్రామ శివారులోని తోర్ల బావి వద్ద తన మిత్రులతో కలిసి మద్యం సేవించాడని ఈ క్రమంలో మూత్ర విసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు తోర్ల బావిలో పడిపోయాడు. ఈ మేరకు సోమవారం బావిలో శవం తేలియాడటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య మంగళి లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు.

## చెరువులో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

**ప్రజాపక్షం/ఎడపల్లి:** చెరువులో దూకి ఓ వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జాన్కంపేట్ గ్రామానికి చెందిన బోదాసు దేవమ్మ(63) అనే వృద్ధురాలు రెండు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లిందని, సోమవారం ఉదయం గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువులో దేవమ్మ మృతదేహం తేలిందని తెలిపారు. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు వివరాలు సేకరించారు. శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తేలియరాలేదు.

## అశోక్ సాగర్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో అశోక్ సాగర్ చెరువులో ఓ గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైంది. ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామ శివారులో గల అశోక్ సాగర్ చెరువులో తూము వద్ద ఓ 45 నుంచి 50సంవత్సరాల వయస్సు గల శవం పడి ఉండటాన్ని గమనించిన స్థానిక పంచాయతీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిశీలించి గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. మృతుడు 45నుంచి 50సంవత్సరాల వయస్సు ఉంటుందని ఎవరైనా తప్పిపోయి ఉంటే గాని సదరు వ్యక్తి వివరాలు తెలిస్తే ఎడపల్లి పోలీసులకు తెలపాలన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడికి మంచిర్యాల వాసుల నిరసన




**ప్రజాపక్షం/మంచిర్యాల:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ వాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ వినాయక్ నగర్, చున్నం బట్టి వాడ ప్రాంతాల ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్నవారు ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండించారు. శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించే ఇలాంటి దాడులను సహించేది లేదని స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూదరి సునీత ప్రభాకర్, దెబ్బటి శంకర్, నిమ్మతి శ్రీనివాస్, తుమ్మ శ్రీశైలం, జిట్ట శ్రీనివాస్, సంగ రాజమౌలి, శంకర్, రమేష్, రామ్మోహన్, దెబ్బటి లక్ష్మి , నిమ్మతి సుమ, పింగిలి సుధ, రమ్య, తుమ్మ వనిత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## లివింగ్ వేతనాలు, కనీస పెన్షన్‌ల సాధనకై పోరాడుదాం




**ప్రజాపక్షం/ఎడపల్లి:** కార్మికుల పని గంటల పెంపుదలను, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తిప్పి కొట్టుతూ, లివింగ్ వేతనాల, కనీస పెన్షన్‌ల సాధనకై ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తూ మేడే దినోత్సవంను జరుపుకోవాలని తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో బీడీ కార్మికులతో మేడే పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ... 139 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం రక్త తర్పణం చేసి 8గంటల పని దినాన్ని సాధిస్తే, నేటి పెట్టుబడిదారి వర్గాలు పది నుంచి 13గంటలు కార్మికులు పని చేయాలంటూ సన్నాయి నొక్కులు నొక్కుతుంటే, వారి అడుగులకు మడుగులొత్తే మనదేశ పాలకులు ఏకంగా చట్టాలనే మార్చి వేసి, అమలు చేయుటకు పూనుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేశ కార్మిక వర్గం అనేక త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, పెట్టుబడిదారులకు అనుకూలంగా తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తిప్పి కొట్టాలని, నేడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీవనానికి సరిపడా వేతనాల కోసం ఈపీఎఫ్ కార్మికులందరికీ కనీస పెన్షన్ 9వేల రూపాయల సాధనకై మేడే రోజున మన పాలకులపై డిమాండ్ చేస్తూ కార్మికులు పెద్ద ఎత్తున మేడేను నిర్వహించాలని బి.మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మండ్లు, మజీద్, యమున, గణేష్, అనసూయ, నికేష్, రవి, ఇబ్రహీం, ఈసూఫ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## గాయని మద్ది పద్మకు వెలుగు కళా, సేవారత్న పురస్కారం



**ప్రజాపక్షం/హాజీపూర్:** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల వేడుకలో గాయని మద్ది పద్మకు ప్రతిష్ఠాత్మకమైన కళారత్న, సేవారత్న పురస్కారాలు లభించాయి. గోదావరి ఖని పట్టణంలోని మార్కండేయ కాలనీ ఆదిత్య రెసిడెన్సీలో ఆదివారం రాత్రి 8 గంటలకు జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ సురభి శ్రీధర్, మద్ది పద్మ గాన ప్రతిభను గుర్తించి కళారత్న పురస్కారాన్ని అందజేశారు. అలాగే, సమాజంలో నిరుపేదలకు ఆమె చేస్తున్న సహాయాన్ని పరిగణలోకి తీసుకుని సేవారత్న పురస్కారంతో సత్కరించారు. జాతీయ స్థాయి కళా, సేవారత్న పురస్కారాలను అతిరథమహారథుల చేతుల మీదుగా మద్ది పద్మ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సింగర్ మధు ప్రియ తల్లి పెద్దింటి సుజాత, గాయకుడు తెల్లం మురళి మధు, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సురభి శ్రీధర్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అవార్డులు అందుకోవడం పట్ల మద్ది పద్మ సంతోషం వ్యక్తం చేశారు. తన ప్రతిభను గుర్తించి కళా, సేవారత్న పురస్కారాలు అందజేసి ప్రోత్సహించిన వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సురభి శ్రీధర్, సంస్థ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్:** ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో ఆర్డీవో లోకేశ్వరరావుతో కలిసి ఆయన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. వృద్ధాప్య పింఛన్, ఉపాధి అవకాశం, ఉద్యోగంలో న్యాయం, వితంతు పింఛన్, భూ సమస్యలు, నష్టపరిహారం వంటి వివిధ సమస్యలపై ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. అదనపు కలెక్టర్ స్పందిస్తూ, ప్రతి సోమవారం వచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస ధ్రువపత్రాల పరిశీలన

**ప్రజాపక్షం/ తిర్యాణి:** తిర్యాణి మండలంలో రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన బుధవారం నుంచి మే 6వ తేదీ వరకు జరుగుతుందని ఎంపిడిఒ మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రత్యేక అధికారి, మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పరిశీలన ఉంటుందన్నారు. దరఖాస్తుదారులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు, అదనపు అర్హత పత్రాలతో మండల పరిషత్ కార్యాలయానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## మందమర్రి ఏరియాలో సిఎంఒ కిరణ్ రాజ్ కుమార్ పర్యటన

**ప్రజాపక్షం/ మందమర్రి:** సింగరేణి కాలరీస్ నూతన చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సిఎంఒ)గా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ రాజ్ కుమార్ మొదటిసారిగా మందమర్రి ఏరియాను సందర్శించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ ఆయనకు మొక్కను అందజేసి, శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఎంఒ కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కార్పొరేట్ స్థాయిలో హైదరాబాద్‌లో కొత్త ఆసుపత్రి నిర్మాణానికి త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం) వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఐటి సీనియర్ ప్రోగ్రామర్ రవి, నరేష్, డివైఎస్ఇ పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా నరేష్ నియామకం

**ప్రజాపక్షం/ మందమర్రి:** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నరేష్ నియమితులయ్యారు. జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపయ్య మాట్లాడుతూ సంఘం అణగారిన వర్గాల కోసం పనిచేస్తుందని, నరేష్ బాబాసాహెబ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరు మధు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం రిఫ్రిజరేటర్ ఏర్పాటు

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో భక్తుల సౌకర్యార్థం రిఫ్రిజిరేటర్ ఏర్పాటు చేశారు. భక్తులకు చల్లని నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన రిఫ్రిజిరేటర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా భక్తులకు చల్లని నీటి కోసం రిఫ్రిజిరేటర్ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు, దేవాలయ ఉత్సవ కమిటి చైర్మన్ మైలారపు మురళీధర్, దేవాలయ అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ముస్తాబైన మూలవిరాట్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** మండలంలోని హోన్నాజీపేట్ గ్రామంలోని రామన్న పాదాల ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి కమిటీ సమావేశం ఈనెల 30న ఉదయం 8 గంటలకు నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ సభ్యులు ధారావత్ దేశ్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ నిర్మల నందగిరి స్వామి, విశిష్ట అతిథులుగా సాధు సమ్మేళన కమిటీ జిల్లా అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ అనంతగిరి స్వామి, శ్రీశ్రీశ్రీ నందగిరి, పోతులూరి అయ్యప్ప స్వాములు హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాగారెడ్డి, ధారావత్ దేశ్‌నాయక్, భగవంత్‌రెడ్డి, దొంతుల నారాయణ, నూకల గంగారాం, నాగభూషణం, విఠల్‌రెడ్డి, మురళి, సత్యం పాల్గొన్నారు.

# అమ్ముకున్నారా? ఆక్రమించుకున్నారా?

## టేకుల కుంట వ్యవహారంలో అనుమానాలు

## ఆయకట్టు తొలగించినా చర్యల్లేని అధికారులు.. రైతుల ఆవేదన



**ప్రజాపక్షం / చెన్నూరు :**చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామ సమీపంలోని కుంట చెరువు ఆక్రమణ వ్యవహారం పలు అనుమానాలకు తావిస్తోంది. కిష్టంపేటకు చెందిన కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు రాత్రికి రాత్రే చెరువు ఆయకట్టును తొలగించి, దాదాపు పది ఎకరాల చెరువును ఆక్రమించి ఏడాది కాలంగా సాగు చేసుకుంటున్నా సంబంధిత ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు నీటిపై ఆధారపడి సాగయ్యే దాదాపు వంద ఎకరాల పంట పొలాలు నీరు లేక బీడు భూములుగా మారుతున్నా అధికారులు కనీసం పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అక్రమార్కులే ఆక్రమించారా లేక అధికారులు కాసులకు కక్కుర్తి పడి అమ్మేశారా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు ఏడాది క్రితం కాంబోజిపేట శివారులోని సర్వే నెంబర్ 88లో గల 9 ఎకరాల 32 గుంటల ్ధంటల కుంట చెరువు ఆనవాళ్లను పూర్తిగా తొలగించి ఆక్రమించారని తెలుస్తోంది.
ఇటీవల చెన్నూరు పట్టణంలోని శనిగకుంట మత్తడి పేలుడు ఘటనలో 17 మందిపై కేసులు నమోదు చేసిన అధికారులు, పది ఎకరాల కుంట చెరువును మాయం చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. టేపశ్నిస్తున్నారు కుంట ఆక్రమణలో లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### నిమ్మకు నీరెత్తినట్లు అధికారుల తీరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెరువులను కాపాడాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, చెన్నూరు ఇరిగేషన్ అధికారులు మాత్రం ప్రభుత్వ చెరువులు ఆక్రమణకు గురవుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంబోజిపేట కుంటతో పాటు చెన్నూరులోని కుమ్మరి కుంట, మంచినీళ్ల చెరువు, ఎల్లక్కపేట చెరువు, కిష్టంపేట ఊర చెరువు, ఆదివార్ పేట శివారులోని అనుముల కుంటలు కూడా ఆక్రమణకు గురయ్యాయని, ఓ అధికార పార్టీ నాయకుడు అనుముల కుంటలో పత్తి మిల్లు నిర్మాణం చేపట్టినా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువుల ఆక్రమణ వల్ల వేలాది ఎకరాల పంట పొలాలు బీడుబారుతున్నాయని, సాగునీరు అందించాల్సిన అధికారులే ధనాపేక్షతో పంటలు ఎండిపోవడానికి కారణమవుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సొమ్ముతో జీతాలు తీసుకుంటూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదని వారు అంటున్నారు. గత ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పథకంలో భాగంగా అభివృద్ధి చేసిన కుంటను అక్రమార్కులు లేకుండా చేసినా అధికారులు స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని రైతులు వాపోతున్నారు. శనిగకుంట మత్తడి పేల్చివేసి ఎనిమిది నెలలు గడుస్తున్నా దాని పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాలకు ప్రాణవాయువు లాంటి చెరువులను కాపాడాలని, రానున్న వర్షాకాలంలో కుంట ఆయకట్టును పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

**బాధ్యతలు గుర్తు చేసే స్థాయికి అధికారులు దిగజారొద్దు – బడికెల మధునయ్య, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు**



చెరువులకు రక్షణ కల్పించి, పంట పొలాలకు సాగునీరు అందించడం ఇరిగేషన్ అధికారుల కనీస బాధ్యత అని సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు బడికెల మధునయ్య అన్నారు. అధికారులు తమ బాధ్యతలను విస్మరించి కార్యాలయాలకే పరిమితం కావడం బాధాకరమన్నారు. కాంబోజిపేట కుంట ఆక్రమణదారులపై చర్యలు తీసుకోకపోగా, కనీసం పోలీసులకు కూడా ఫిర్యాదు చేయకపోవడం అనుమానాస్పదంగా ఉందన్నారు. ప్రజలు అధికారులకు వారి బాధ్యతలు గుర్తు చేసే వరకు తీసుకురావద్దని హితవు పలికారు. ఇప్పటికైనా కుంట చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, ఆయకట్టు నిర్మాణం త్వరగా చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో రైతులతో కలిసి అధికారుల అలసత్వాన్ని ఎండగడతామని ఆయన హెచ్చరించారు.

# అంకాపూర్ విడిసి దౌర్జన్యం

## పంచాయతీ పేరా ప్లాట్లు, ఇల్లు బెదిరించి రిజిస్ట్రేషన్ చేయించారు...

## విడిసిని అతిక్రమిస్తే రూ. 25 లక్షలు జరిమానా విధిస్తామన్నారు

## భర్త ప్రాణాలకు విడిసి, మరిది నుంచి ప్రాణాపాయం ఉంది

## గ్రామాభివృద్ధి కమిటి సభ్యులపై చర్యలు తీసుకోవాలి

## బాధితురాలు అంబటి సాహితి




**ప్రజాపక్షం / ఆర్మూర్ :**ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాభివృద్ధి కమిటి అన్నదమ్ముల పంచాయతీ పేరా బెదిరించి తన భర్తతో రెండు ప్లాట్లు, ఇల్లు రిజిస్ట్రేషన్ చేసుకొని బెదిరిస్తున్నందున పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి చెందిన అంబటి సాహితీ చెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఐదు నెలల కిందట అంకాపూర్‌లోని గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు తన అత్తమ్మ అంబటి లక్ష్మి పంచాయతీ విషయంలో తన భర్త అంబటి శ్రీకాంత్, మరిది శ్రీధర్‌లను పిలిపించారన్నారు. అత్తమ్మ పంచాయతీ అని పిలిచిన విడిసి సభ్యులు ఇద్దరు అన్నదమ్ముల ఆస్తి పంపకం పంచాయతీ ఉందని చెప్పారన్నారు. అయితే 2021లోనే అన్నదమ్ములు ఆస్తి పంపకాలు చేసుకున్నారని చెప్పిన విడిసి కోశాదికారి సల్ల మోహన్‌రెడ్డి వినిపించుకోకుండా తమను బెదిరించారన్నారు. అప్పటి ఆస్తి పంపకాలు చేసుకున్న ఒప్పందాన్ని చూయించినా బేఖాతరు చేశారన్నారు. తన మరిది శ్రీధర్‌కు ఏడు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని చెప్పినా పట్టించుకోలేదన్నారు. అన్నదమ్ముల మధ్య ఐదు ప్లాట్లు, ఒక్కొక్కరికి ఎకరం వ్యవసాయ భూమి, అత్తమ్మ పేరా ఇల్లు ఉందన్నారు. గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు తన భర్త శ్రీకాంత్‌ను బెదిరించి బలవంతంగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తీసుకెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించారని చెప్పారు. విడిసి పంచాయతీలో మరిది శ్రీదర్ రాకున్నా ఆయన పక్షాన కోశాదికారి మోహన్‌రెడ్డి వకల్తా పుచ్చుకొని మాట్లాడుతున్నాడని వివరించారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని విడిసి కోశాదికారి సల్ల మోహన్ రెడ్డి వద్దకు వెళ్తే ఏం చేసుకుంటారో చేసుకోండి, బూతు మాటలు తిడుతూ బెదిరించారన్నారు. తనను మహిళ అని చూడకుండా బెదిరించాడని చెప్పారు. గ్రామాభివృద్ధి తీర్పు, కట్టుబాట్లను ధిక్కరిస్తే రూ. 25 లక్షలు జరిమానా విధించడానికి తీర్మానం చేసినట్టు ఆమె తెలిపారు. తమ పక్షాన ఒకరిని జమానత్ తీసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం తాము న్యాయం చేయాలని కోరుతుండడంతో జమానత్ ఉన్న వ్యక్తికి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తన భర్త ప్రాణాలకు గ్రామాభివృద్ధి కమిటి, మరిది శ్రీధర్‌ల నుంచి ప్రాణాపాయం ఉందన్నారు. తన మరిది ఇనుప రాడ్, కత్తితో భర్తను చంపడానికి వచ్చాడన్నారు. తమకు న్యాయం జరగనట్లయితే కుటుంబ సభ్యులందరం కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడతామని ఆమె హెచ్చరించారు. గత ఐదు నెలల నుంచి తమను ఇబ్బందుల గురిచేస్తున్న గ్రామాభివృద్ధి కమిటి సభ్యులపై జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు చర్యలు తీసుకొని తమను రక్షించాలని ఆమె కోరారు.

# ఆత్మహత్య చేసుకుని ఇద్దరు, వడదెబ్బతో ఒకరు మృతి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లిలోని సమ్మక్క, సారాలమ్మ జాతర ప్రదేశంలో మంథని మండలం లక్కేపూర్ గ్రామానికి చెందిన పందుగ మొగిలి(42) సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఈనెల 25న ఓ మహిళను హత్య చేసి పరారీలో ఉన్న మొగిలి చివరకు ఆత్మహత్య చేసుకున్నట్లు బసంత్‌నగర్ పోలీసులు తెలిపారు.
గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగి జంగ మల్లయ్య సోమవారం తన ఇంటిలో తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మల్లయ్య భార్య ఇటీవల మరణించగా ఆ ఆవేదనతో తీవ్ర మనస్తాపానికి గురైన మల్లయ్య ఆత్మహత్య చేసుకొని ఉంటాడని భావిస్తున్నారు. గోదావరిఖని పోలీసులు కేసు నమోదు చేశారు.
పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌కు చెందిన లారీ డ్రైవర్ దేవి శేఖర్(43) సోమవారం వడదెబ్బ తగిలి మృతి చెందాడు. సిమెంటు లోడుతో వైజాగ్ వెళ్లి తిరిగి వస్తుండగా శేఖర్ అస్వస్థతకు గురయ్యాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించాడు.

# ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, పోషం దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోగులకు పండ్లు పంపిణీ చేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్ తెలిపారు. నిత్యం ప్రజాసేవకు అంకితమైన సంధ్యారాణి, పోషం దంపతులకు నాయకులు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలసాని సత్యంగౌడ్, ఆలకుంట మల్లేష్, మాడ అనిల్‌రెడ్డి, తమ్మనవేణి మల్లేష్, మాడ ప్రభాకర్‌రెడ్డి, గోలి పురుషోత్తం, బదావత్ అనిల్‌నాయక్, శాఖపురం కుమార్‌లు పాల్గొన్నారు.

# అతిపురాతన ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ప్రసిద్ధిగాంచిన అతిపురాతన ఆలయంగా పేరుగాంచిన శ్రీ కనకసోమేశ్వర ఆలయంలో సోమవారం భక్తులుప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకార్చనలు జరిపించారు. ఉదయం నుండే కొండపైకి చేరుకుని కోనేటిలో పుణ్యస్నానాలు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు కొండ కింద చిట్టాపూర్ గ్రామానికి చెందిన దాతలు సామల సరళ గంగాధర్, పవన్ కళ్యాణ్ కూతురు రుచితలు మహాఅన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంఘ రాజన్న, వైస్ చైర్మన్ తుక్కారాం, కమిటీ సభ్యులు ముష్కరి రమేష్, శ్రీధర్, నాయకులు లింగ స్వామి, లక్ష్మ ణ్, శ్రీధర్, నవీన్, నికేష్ తదితరులు ఉన్నారు.